**An Article on Sri Rama Chandra Raju garu**

**by Sagiraju Ramakrishnam Raju(Ardhavaram)**

# ఓం నమో భగవతే శ్రీ రమణాయ




ఓం శ్రీ అరుణాచలేశ్వరాయనమః

ఓం నమో భగవతే శ్రీ రమణాయ,

ఓం శ్రీ నాన్న పరమాత్మనేనమః,

వాసుదేవా, వాసుదేవా, వాసుదేవాయనమః

సభాయనమః,

వడ్లవానిపాలెం సాగిరాజు రామచంద్రరాజు కమనీయ శుభ చరిత్ర ప్రారంభిస్తున్నాను. నిష్కామ కర్మకు ప్రతీకగా, శ్రీ నాన్నగారికి నీడలా, అంతే వాసిగా యాబది సంవత్సరాలు శ్రీ నాన్నగారి పాదసేవలో గడిపిన ధన్యజీవి. యుక్త వయస్సులో ఆంధ్ర పత్రిక విలేఖరిగా, సిమెంటు డీలరుగా వ్యాపార జీవితం గడిపారు. పత్రికా విలేఖరిగా, ఉన్న వాస్తవాలు రాయటంతో వాళ్ళు కోర్టులో దావాలు వేసేవారు. ఆ బాధలని వదిలించుకుని ఆధ్యాత్మిక జీవనం వైపు భగవాన్ మరల్చారు. శ్రీ నాన్నగారి ప్రవచనాలని వ్రాసి, సేకరించి, వాటితో జీవిస్తూ, వాటిని గుట్టుగా, గుంభనంగా పరిశీలించి, జీర్ణించుకుని కళంకం లేని వ్యక్తిగా

జీవించారు. శ్రీ నాన్నగారి ప్రవచనాలని పత్రికలో వ్రాస్తూ, ఏ తేదీలలో ఎక్కడ ప్రవచనమో భక్తులకి తెలిపేవారు. నేను జిన్నూరులో శ్రీ నాన్నగారిని కలవబోతే ఆయన లేరు వడ్లవానిపాలెం వెళ్లి ఆయనని కలవండి అంటే, వారితో నేను అయ్యా నాది అర్ధవరం సాగిరాజు రామకృష్ణంరాజుని అనగా ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారు. అంటే రెండు వందల సంవత్సరాలకి పూర్వం అర్ధవరం నుంచే మా కుటుంబ సభ్యులు సాగిరాజు వారే, 'వడ్లు' బాగా పండే వడ్లవానిపాలెం చేరుకొని వ్యవసాయం చేసుకునేవారం. బోర్లలో మంచి నీళ్ళు పడతాయని ఇక్కడకి వచ్చాము అన్నారు.

భగవాన్ "ఏ సంబంధం లేకపోతే ఇప్పుడు కలిశామా, ఇది మరుజన్మకు కలపదా" అన్న వారి వాణి ప్రకారం భగవాన్ బిడ్డ అయిన శ్రీ నాన్నగారి వద్దకి చేర్చారు. శ్రీ నాన్నగారి సంస్థానంలో ఆర్ధిక మంత్రిగా నాన్నగారికి ప్రేమతో ఇచ్చే ధనాన్ని రహస్యంగా ఎవరికి అందజేయాలో వారికి అందజేసేవారు. శ్రీ నాన్నగారి జేబులో ఏమీ ఉంచుకోలేదు, వచ్చిన ధనాన్ని ఇచ్చేవారు ఎక్కడా తేడా లేదు. నాన్నగారు రామచంద్రరాజు గారితో ఏ పనులు ఉన్నా అధికారులతో నేను చెప్పానని చెప్పండి అనగా, దానితో ఆ పనులు సజావుగా జరిగిపోయేవి. స్వామి కార్యమే స్వకార్యం అనుకునేవారు రామచంద్రరాజు గారు.

జిన్నూరు సత్సంగంలో శ్రీ నాన్నగారు "రామచంద్రరాజు గారు నాకు తల్లి" అన్నారు. అంటే ఎవరైనా ప్రేమ పూరితంగా తల్లితో కష్ట సుఖాలు తెలుపుకొంటారు. శ్రీ నాన్నగారి దివ్యహస్తస్పర్శను రామచంద్రరాజు గారి చేయి పట్టుకుని నడిచిన దృశ్యం మన భక్తులు అందరికీ తెలిసిన విషయమే. రామచంద్రరాజు గారు ఇంటర్మీడియట్ వరకూ చదివారు. విదేశీ భక్తులతో ఇంగ్లీషులో సంభాషించి వారి ఇబ్బందులకు పరిష్కారం చూపేవారు. వారి కుటుంబ సభ్యులు ఉన్నత విద్యలో ఆరి తేరి వ్యాపార రంగంలో రాణిస్తున్నారు. వారి కుటుంబీకులు నైతికతతో, ఆనందంగా జీవిస్తున్నారు. వారిని అందరిని నాకు పరిచయం చేసేవారు. రామచంద్రరాజు గారి భార్యామణి సమీప గ్రామమైన మునసబు గారి కుమార్తెగా రామచంద్రరాజు గార్కి ధర్మపత్నిగా భర్తకు నవవిధ సేవలు అందించిన పుణ్య చరితురాలు. ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, వారిని క్రమశిక్షణతో జీవింపచేసి వారిలో ఇద్దరికి యోగ్యులైన వారికిచ్చి వివాహం జరిపించారు. వారు సుఖశాంతులతో జీవిస్తున్నారు.

శ్రీ నాన్నగారు జిన్నూరు సత్సంగంలో "రామచంద్రరాజు గారు నా జీవితంలో కొంచెం ఆలస్యంగా చేరినా నా తుదిశ్వాస వరకు నా సేవలోనే జీవిస్తారు" అన్నారు. అది అక్షర సత్యమైనది.

ఇక్కడ ఒక ఉపకథ తెలపడం ధర్మం. రామచంద్రరాజు గారితో వేల్పూరి యోగిగారి ఆశ్రమానికి నాడీ వైద్యంతో, ఆయుర్వేద వైద్యంతో మీ ఆరోగ్య సమస్యలు అన్నీ పరిష్కారం అవుతాయి. అది నా అనుభవం. నాకు బైపాస్ సర్జరీ జరగాలి ఖమ్మం నుంచి వచ్చిన శర్మ గారు నా నాడిని చూసి ఇలా అన్నారు. మీకు షుగర్, B.P ఉంది, మీరు బైపాస్ సర్జరీ చేయించుకునే స్థితిలో ఉన్నారని ఆయుర్వేద మందులు ఇచ్చారు, నేను సుఖంగా ఉన్నాను అన్నాను. దానిపై అలాగే వేల్పూరు వస్తాను అన్నారు. వారి ఒక అమ్మాయికి మానసిక రోగం ఉంది, ఆమెను తీసుకుని వస్తానన్నారు. ఆమె ప్రయాణమైతే బయట ఉండి రాలేకపోతున్నాను అన్నారు. మరో అవకాశం ఆమె మత్తులో ఉండి లేవటం లేదని రాలేకపోయాను అన్నారు.

శ్రీ నాన్నగారి భక్తురాలు, యోగిగారు భక్తురాలైన ఆయేషాకు నేను విషయం చెబితే యోగిగారు డా|| శర్మగారితో రామచంద్రరాజు గారు నాన్నగారి భక్తులు, నాకు ఆత్మీయులు మీరు వారికి వైద్యం చెయ్యాలి అంటే ఒకరోజు ముందు రమ్మనమంటాను, వసతి ఏర్పాట్లు చేస్తాను అనగా రాత్రి 02.30 గంటలకు నాడి చూపించి రోగ నిర్ధారణ ఇద్దరికీ చేస్తాను అన్నారు. రాత్రి 02.30 గంటలకు ప్రశాంత స్థితిలో ఉంటారు. ఏ ఆహారం తీసుకోరు కాబట్టి బాగా పరిశీలించవచ్చు అన్నారు. ఆ కథ వికటించింది, హార్ట్ ఎటాక్, స్టంట్ వేయడం జరిగింది. “కానున్నది కాకమానదు” అనుకోవాలి.

రామచంద్రరాజు గారు నాకు సోదరులుగా మా కుటుంబానికి, వారి కుటుంబానికి ప్రేమానురాగాలు పెనవేసుకున్నాయి. వారి ఆత్మీయత నేను మరువలేను. నా వ్యాస రచనలో అక్షరం తప్పులు సరిచేస్తూ తగిన వివేకవంతమైన సూచనలు, సలహాలు తెలిపేవారు. రోజు ఫోనులో దేశ రాజకీయాలు, సంఘ సామాజిక పరిస్థితులు రోజు ఫోనులో మాట్లాడుకుంటూ ఉండేవాళ్లము. నాతో రామచంద్ర రాజు గారు అయ్యా గురువు గారు ఇంకా ఏమైనా విశేషాలు ఉంటే చెప్పండి అనేవారు. ఆ విశ్లేషణలు ఆనందంగా నవ్వు పుట్టించేవిగా ఉండేవి. అవి అరగంట సమయం పట్టేది. చివరగా “అంతా బాగున్నారు కదా! అనేవారు, అలాగే వారిని స్వామి అనేవాడిని.

స్వామి అంటే సొత్తుగలవారని. శ్రీ నాన్నగారి ఆధ్యాత్మిక సంపదను కలిగి ఉన్నవారని అర్థం. రామచంద్రరాజు గారు వైకుంఠ ప్రాప్తి పొందారనే వార్త నాకు తెలిసి నా నోట మాట రాలేదు. పోయేముందు బాగానే ఉన్నాను అంటే మీరు పాలకొల్లు వచ్చాక కలుస్తాను అనగా ఆయన అన్నారు మీ “సెల్” సరిగా పనిచేయడం లేదంటే నేను స్మార్ట్ ఫోన్ కొన్నాను, రింగ్ చెయ్యండి అంటే అది జిన్నూరు వాసం శిరసా నమామి అనే స్లోగన్ వచ్చింది. ఈ నెంబరును మీరు ఫీడ్ చేసుకోండి అంటే, అలాగే అని ఆనందంగా

అనేవారు. వారు శ్రీ నాన్నగారి హృదయంలో కలిసిపోయారు, ఆనందంగా ఉన్నారు. చింతపర్రు అప్పలరాజు గారు కాలం చేస్తే సంతాప సభలో శ్రీ నాన్నగారు అప్పలరాజు గారి కుటుంబ సభ్యులను మర్చిపోయి నాలో కలిసిపోయారు అన్నారు. అలాగే రామచంద్ర రాజుగారు హృదయంలో కలిసిపోయారు. హృదయ వాసిగా ఆనందంగా ఉన్నారు. "కాలాతీత స్థితి" చేరుకొన్న పుణ్యచరితులు, ధన్యజీవి. శరణాగతి పారిజాతమా, జయ మంగళం మీకు శుభమంగళం అంటున్నారు. ఇట్లు వారి ఆత్మీయ సోదరుడు. ఈ నాలుగు మాటలు నాతో పలికించిన నిర్వాహకులకు సభా సాంప్రదాయం ప్రకారం వారికి నా కృతజ్ఞతలు తెలుపుకొంటూ సెలవు తీసుకుంటున్నాను.

నమస్కారం,

సాగిరాజు రామకృష్ణంరాజు.